క్లుప్తంగా

మామయ్య గెలుపు కోసం..



జిర్రావారిపాలెంలో ప్రచారం చేస్తున్న నిహారికరెడ్డి

కలిగిరి: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కుమారుడు సతీమణి నిహారికరెడ్డి గురువారం కలిగిరి పంచాయతీ జిర్రావారిపాళెంలో ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయం పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొర్రా మస్తాన్‌రెడ్డి, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ వెంకట ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటిని విమర్శించే స్థాయి ఆనంకు లేదు



విలేకరులతో మాట్లాడుతున్న స్థానిక నేతలు

ఉదయగిరి: మేకపాటి కుటుంబం రాజకీయంగా జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే ఒక బ్రాండ్ అని, ఆ కుటుంబాన్ని విమర్శించే స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డికి లేదని వైఎస్సార్‌సీపీ నేతలు ముర్తుజాహుస్సేన్, అక్కుల్‌రెడ్డి, గడియాల్చి ఎస్దాని అన్నారు. ఉదయగిరిలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రచార కార్యక్రమంలో భాగంగా చెప్పిన విషయాలను వక్రీకరించి, అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరించడం సరికాదన్నారు. మేకపాటి కుటుంబాన్ని విమర్శించే ముందు నీ స్థాయేంటో తెలుసుకుని మాట్లాడాలని, అనవసరంగా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

అప్పసముద్రంలో ఇంటింటా ప్రచారం



అప్పసముద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ

ఉదయగిరి: మండలంలోని అప్పసముద్రం పంచాయతీలో గురువారం జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి కరపత్రాలు అందించారు. సంక్షేమ సారథి జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుటూరి హరి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం



ఉదయగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఉదయగిరి: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్ ఆధ్వర్యంలో సినిమాహాలు వీధి, మంగలికట్ట, శ్రీనగర్‌కాలనీ, ఇందిరానగర్ కాలనీల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థిస్తూ కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యు. శ్రీనివాసులు, పెంచలయ్య, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

వరికుంటపాడు: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరుగుతుందని ఎంపీడీఓ తోట వెంకటకృష్ణకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జి.వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ పాల్గొనాలన్నారు.

మళ్లీ ఫ్యాన్ గాలే

రెండో స్థానం కోసం పోటీపడుతున్న సైకిల్, గ్లాస్

- 90 శాతం మందికి సంక్షేమ పథకాలు
- ఒక్కొక్క కుటుంబానికి కనీసం రెండు.. అంతకు మించి పథకాలు
- సుస్థిర అభివృద్ధి, సంక్షేమానికే ఓటు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నమ్మకం
- చంద్రబాబు అంటే మోసం



కావలి నియోజకవర్గంలో మళ్లీ ఎగిరే జెండా వైఎస్సార్‌సీపీగానే కనిపిస్తోంది. ఊరూరా ఫ్యాన్ గాలి బలంగా వీస్తోంది. నియోజకవర్గ ప్రజల్లో 90 శాతం కుటుంబాలకు గడిచిన 58 నెలల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చింది. మరో వైపు కావలికే తలమానికమైన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయగా, రామాయపట్నంపోర్టు మొదటి దశ పూర్తయింది. వీటికి అనుబంధంగా సుమారు ఆరు వేల ఎకరాల్లో తీరం వెంబడి పారిశ్రామిక హబ్ ప్రణాళిక కూడా సిద్ధమైంది. ఇదే అభివృద్ధిని గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం విస్మరించింది. ఐదేళ్లు ఇదిగో..అదిగో అంటూ కాలయాపన చేసిన టీడీపీ.. ఎన్నికలకు నెలన్నర ముందు కనీసం డీపీఆర్ లేకుండా.. రూపాయి నిధులు కేటాయించకుండా శంకుస్థాపన చేసి మభ్యపెట్టింది. చంద్రబాబు విస్మరించిన ప్రాజెక్ట్‌లను తన ప్రభుత్వం వస్తే నిర్మిస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి కేవలం మూడేళ్లలో ప్రారంభించి పూర్తి చేశారు. ఈ నమ్మకమే వైఎస్సార్‌సీపీకి బలంగా మారింది. టీడీపీ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయింది.

కావలి: గడిచిన ఐదేళ్లలో కావలిలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌తో సుస్థిర అభివృద్ధికి అడుగులు పడ్డాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రతి కుటుంబానికి భరోసా కల్పించింది. కోవిడ్ కారణంగా రెండేళ్ల పాటు అన్నీ వ్యవస్థలు స్తంభించిపోయినా కావలి ప్రగతి మాత్రం ఆగలేదు. ఒక వైపు సంక్షేమ పథకాల ద్వారా పేదరికాన్ని మూలాల్లో నుంచే తొలగించాలనే లక్ష్యంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపైన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగడంతో కలగానే మిగిలిపోయిన రామాయపట్నం పోర్టు వాస్తవరూపం దాల్చింది. మత్స్యకారులు కలలో కూడా ఊహించని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ రెండేళ్లలోనే నిర్మాణం పూర్తి చేసుకుంది. హార్బర్‌తో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలట్ ప్రాజెక్టు కింద 50 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్క్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టింది. దీంతో సాగర తీరంలో ఉద్యోగాల వెల్లువ మొదలుకానుంది.

డీబీటీ ద్వారా పథకాలకే రూ.2,277.50 కోట్లు

కావలి నియోజకవర్గంలో గత ప్రభుత్వాలేవీ చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దాదాపు 36 సంక్షేమ పథకాలకు సంబంధించి 58 నెలల్లో రూ.2,277.50 కోట్లు డీబీటీతో జనం ఖాతాల్లో జమ చేసింది. నాన్ డీబీటీ పథకాలైన ఇళ్లు, స్థలాలు వంటి ప్రభుత్వం భారీ ఎత్తున పేదల సంక్షేమానికి ఖర్చు చేసింది.

రాబోయే ఐదేళ్లలో ఉద్యోగాల జాతర

రానున్న ఐదేళ్లలో కావలి నియోజకవర్గం మహానగరాల జాబితాలో చేరే స్థాయిలో అభివృద్ధి చెందనుంది. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు అనుబంధంగా ఏర్పాటు కానున్న పరిశ్రమలతో వందలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది. తీరంలోని మత్స్యకారులతో సుమారు రూ.1,250 కోట్లతో రాయితీపై పెద్ద పడవల కేటాయింపు జరగనుంది. వీటితో పాటు రుద్రకోట నుంచి రాచర్లపాడు వరకు ఏర్పాటు కానున్న పారిశ్రామిక కారిడార్‌తో వేలాది ఉద్యోగాలు లభించనున్నాయి. దామవరం ఎయిర్‌పోర్ట్, బిట్రగుంట రైల్వే ప్రగతితో దగదర్తి, బోగోలు మండలాలు పట్టణ హోదాను సంతరించుకోనున్నాయి. పరిశ్రమల స్థాపనతో రైతుల భూముల ధరలు, రియల్ ఎస్టేట్ రంగం కూడా ఉవ్వెత్తు స్థాయికి చేరుకునే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

చంద్రబాబు వస్తే... ఇవ్వడనే భయం

చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉండే ఏ పథకాలు అమలు చేయడని, ఆయన ప్రకటించిన మేనిఫెస్టోనూ దాచేస్తారనే భయం.. టీడీపీని ప్రాణంగా ప్రేమించే ఓటర్లకూ ఉంది. 1994లో, 1999, 2014 ఎన్నికల్లో ఇచ్చిన, చెప్పిన ఏ పథకాన్ని, హామీలను నెరవేర్చిన చరిత్ర లేకపోవడంతో ఇప్పుడు పార్టీ కంటే.. వ్యక్తిగత అభివృద్ధే ముఖ్యమనే ఉద్దేశంతో ఆ పార్టీ నేతలు ఉన్నారు.

ఈ దఫా టీడీపీ మూడోస్థానానికే!

ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల్లో టీడీపీకి పడే సంప్రదాయ ఓట్లకు ఈ దఫా వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాలతో భారీగా గడిపడుతోంది. మరో వైపు ఆ పార్టీ అభ్యర్థిపై పార్టీ శ్రేణుల్లోనే కాకుండా ప్రజల్లోనూ తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఇప్పటికే ఆ పార్టీ శ్రేణులు వైఎస్సార్‌సీపీ వైపు వెళ్లిపోయాయి. ఇంకోవైపు టీడీపీ అభ్యర్థికి రెబల్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థికి కూటమిలోని జనసేన గుర్తు రావడంతో కూటమి పార్టీల కేడర్ రెబల్‌కు మద్దతు ఇస్తున్నారు. ఈ విధంగా సైకిల్‌కు పడాల్సిన ఓట్లనీ.. గాజుగ్లాస్‌కు బదిలీ అయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయిన రాజకీయ పండితుల అభిప్రాయం. ఆ లెక్కన టీడీపీ మూడోస్థానానికి చేరుతుందని అంచనా.

పెరిగిన వైఎస్సార్‌సీపీ గ్రాఫ్

గడిచిన 58 నెలల్లో కావలి నియోజకవర్గంలో జనాభా, ఓటర్లకు మించి సంక్షేమ పథకాల లబ్ధి సంఖ్య ఉంది. 2022 లెక్కల ప్రకారం కావలి నియోజకవర్గంలో 3,37,118 మంది జనాభా ఉంటే.. 2024 ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం 2,34,138 మంది ఓటర్లు ఉన్నారు. అయితే 3,58,474 మందికి సంక్షేమ పథకాలు అందాయి. అంటే ఒక్కొక్క ఇంట్లో రెండు నుంచి అంతకు మించిన పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుంది. దీంతో ప్రజలందరూ వైఎస్సార్‌సీపీకే మొగ్గు చూపుతుండడంతో ఆ పార్టీ గ్రాఫ్ మరింతగా పెరిగింది. గతంలో పోల్ అయిన ఓట్లలో సుమారు 50 శాతం ఓట్లు వైఎస్సార్‌సీపీ దక్కించుకుంటే.. రాబోయే ఎన్నికల్లో ఈ శాతం అంచనాలకు అందదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం రాబోయే ఐదేళ్లలో దాదాపు రూ.3 వేల కోట్లకు పైచిలుకు సంక్షేమ పథకాల రూపంలో పేదలకు అందనుంది. సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీతో పాటు టీడీపీ, ఇతర పార్టీలను అభిమానించే వారికి కూడా దక్కాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో కచ్చితంగా అందుతాయనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది.

58 నెలల్లో డీబీటీ ద్వారా చేకూరిన సంక్షేమ లబ్ధి

వైఎస్సార్ పింఛన్ కానుక	రూ.426 కోట్లు
జగనన్న అమ్మఒడి	రూ.142 కోట్లు
వైఎస్సార్ ఆసరా ద్వారా	రూ.132.50 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	రూ.37 కోట్లు
వైఎస్సార్ చేయూత	రూ.75 కోట్లు
ఇతర పథకాలకు	రూ.1,465 కోట్లు
మొత్తం లబ్ధి	రూ.2,277.50 కోట్లు

టీడీపీది బోగస్ మేనిఫెస్టో

- ప్రజలను వంచించడానికి మళ్లీ సంసిద్ధం
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పక్కన బీద మస్తాన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి

కావలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతతో కూడిన మేనిఫెస్టో ప్రకటిస్తే.. చంద్రబాబు దేశవ్యాప్తంగా అన్ని పార్టీల మేనిఫెస్టోల్లోని పథకాలను కాపీ చేసి మసాలా బోగస్ మేనిఫెస్టోను ప్రకటించాడని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సంక్షేమ పథకాలు ఇవ్వడానికి జగన్ 'సిద్ధం' అంటుంటే.. మరోసారి ప్రజలను వంచించడానికి చంద్రబాబు 'సంసిద్ధం' అంటున్నాడని ఎద్దేవా చేశారు. గురువారం రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు, మాజీ ఎమ్మెలే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కావలి పట్టణంలోని మద్దూరుపాడు, బుడమగుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు విజన్ టెలివిజన్‌లోనే కనిపిస్తే జగనన్న విజన్ ప్రతి విలేజ్‌లోనూ కనిపిస్తోందని చెప్పారు. 2014–19 మధ్య చంద్రబాబు 600 అబద్ధాల మేనిఫెస్టోతో మోసం చేశాడు కాబట్టే చంద్రబాబును నమ్మకుండా 2019లో టీడీపీని చిత్తు చిత్తుగా ఓడించి చెత్తబుట్టలో పడేశారని గుర్తు చేశారు. టీడీపీ మేనిఫెస్టో చూసి జనం నవ్వుకుంటున్నారని 'అబద్ధానికి పసుపు రాసినట్టు ఉందన్నారు. అబద్ధాలు, మోసాలతో నిండిన కూటమి మేనిఫెస్టోకు, ఆఖరికి ప్రధాని మోదీ గ్యారెంటీ కూడా లేదని, నెరవేర్చని హామీలను బీజేపీకి రుద్దవద్దని స్వయాన మోదీనే చంద్రబాబు మేనిఫెస్టోకు దూరంగా ఉన్నారంటే, అందరూ ఆలోచన చేయాలని అన్నారు. మళ్లీ ఆ తరహా మోసాలు చేసేందుకు చంద్రబాబు ప్రజల ముంగిటకు వచ్చారన్నారు. చంద్రబాబుకు అధికారం అనేది దోచుకోవటానికే తప్ప పాలించడానికి కాదన్నారు. చంద్రబాబు అభివృద్ధిపై చెబుతున్న మాటలు గ్రాఫిక్స్‌లోనే కనిపిస్తాయన్నారు. అయినా ఇప్పటికీ చంద్రబాబులో మార్పు రాలేదని, ఓటమి భయంతో జగన్‌పై హత్యాయత్నానికి కూడా చంద్రబాబు ఒడిగట్టారన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో అన్ని వర్గాల ప్రజలు మళ్లీ సీఎం వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, కావలి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పులి చక్రపాణి, పులి రజని, వేణు, స్కైల్యాబ్, పందిటి కామరాజు, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

కాకర్లకు గ్రూపుల కాక

బలమైన టీడీపీ కేడర్ దూరం

- పిచ్చెక్కిస్తున్న వర్గాల మధ్య ఆధిపత్యం
- మెట్టుకూరును వ్యతిరేకిస్తున్న సీనియర్లు
- నేతలను సమన్వయం చేయలేక సతమతం

కలిగిరి: 'మూడు ముస్తే.. ఆరు ఊడిపోతున్నట్లు' ఉదయగిరి టీడీపీ పరిస్థితి మారింది. ఎన్నికల తేదీ దగ్గర పడుతుంటే.. ఉదయగిరి టీడీపీలో నేతల మధ్య గ్రూపుల తగాదాలు ఆ పార్టీ పుట్టి ముంచున్నాయని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. గ్రామాల్లో గ్రూపులతో టీడీపీ క్యాడర్ పూర్తి స్థాయిలో నిర్వీర్యమైపోయింది. ఇప్పటికే పాత నేతల గ్రూపులతో చెల్లాచెదురైన ఆ పార్టీలో మరో కొత్త గ్రూపుల రాకతో ఉన్న సీనియర్లు కాకర్లకు కాక పుట్టిస్తున్నారు. ఉదయగిరి టీడీపీ టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావును కాదని ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ టీడీపీ టికెట్ దక్కించుకున్నారు. ఉదయగిరిలో బలమైన కేడర్ కలిగిన బొల్లినేనికి చంద్రబాబు జాతీయ స్థాయిలో పదవి కట్టబెట్టినప్పటికి కాకర్లతో నడవటానికి అంగీకరించలేదు. ఇప్పటికే టీడీపీలో ఉన్న బొల్లినేని వర్గీయులు కాకర్లకు దూరం కావడంతో పక్క పార్టీలోని కొంత మందికి ప్యాకేజీలు ఇచ్చిన పార్టీలోకి తెచ్చుకున్నా.. కొత్త, పాత నేతల మధ్య పొసగని పరిస్థితులు కాకర్లకు శిరోభారంగా మారింది. కేవలం ఎన్ఆర్ఐ కాకర్ల దగ్గర డబ్బుల కోసమే ఆయన వెంట తిరుగుతున్న ఈ గ్రూపులు రేపటి ఎన్నికల్లో ఏ మాత్రం సహకరిస్తారో తెలియని పరిస్థితి. కాకర్ల వెంట ఉన్న టీడీపీ నేతలు గతంలో బొల్లినేని అండతో నాలుగు రూపాయలు సంపాదించుకున్న వారే కావడంతో చివరాఖరులో దెబ్బకొట్టే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

నైరాశ్యంలో టీడీపీ అభ్యర్థి

ఉదయగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు అవకాశాలపై నైరాశ్యంలో పడిపోయాడు. ఇప్పటికే మండలంలో కాకర్ల వర్గంతో పాటు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు గ్రూపు ఉండగా కొత్తగా చిరంజీవిరెడ్డి గ్రూపు తోడయ్యింది. కాకర్ల సురేష్‌తో పాటు ఎన్నికల బాధ్యతలు చేపడుతున్న ఆయన సోదరుడు సునీల్ కూడా స్థానిక టీడీపీ నాయకులతో సఖ్యతగా ఉండడం లేదని విమర్శలు వస్తున్నాయి. డబ్బులకు మనుషులను పెట్టి గ్రామాల్లో టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారానికి స్పందన కనిపించడం లేదు. మరో వైపు బొల్లినేని తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లో కాకర్లకు సహకరించవద్దని తన కేడర్‌కు సూచించడంతో కాకర్ల నియోజకవర్గంలో ఒంటరైపోయాడు. ఇంకో వైపు మెట్టుకూరు చిరంజీవిరెడ్డికి భారీ ప్యాకేజీ ఇచ్చి పార్టీలోకి తెచ్చుకున్నారనే ప్రచారం జోరందుకోవడంతో.. మిగతా లీడర్లు సైతం మాకేది ప్యాకేజీలు అని కాకర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వరికుంటపాడు మండలంలో పలువురు వైఎస్సార్‌సీపీలోని లీడర్లకు ప్యాకేజీలు ఇచ్చి టీడీపీలో చేర్చుకున్నప్పటికీ వారిని పాత లీడర్లు అంగీకరించడం లేదు. ఎన్నికల సమయంలో వీరితో తమ పెత్తనానికి ఎక్కడ గండిపడుతుందోననే ఆందోళనతో పలు సందర్భాల్లో అవమానిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో కాకర్ల సైతం వర్గాలను సమన్వయం చేసుకోలేక తలపట్టుకుంటున్నారు. దీంతో వారు సైతం దూరదూరంగా ఉంటూ కాలక్షేపం చేస్తున్నారు. కలిగిరి మండలంలో పట్టుందని భావించి చిరంజీవిరెడ్డిని తీసుకువస్తే.. కాకర్లకు కొత్త తలనొప్పి తయారైంది. అతని వల్ల ఉన్న నాలుగు ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉందని, కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిన చందంగా తయారవుతుందని కాకర్ల తన సన్నిహితుల దగ్గర వాపోతున్నట్లు సమాచారం. కొత్తగా వచ్చిన వారు గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని టీడీపీ సీనియర్ నాయకులు కాకర్ల వద్దే తెగేసి చెప్పారు.

నేడు మేకపాటి విజయ సంకల్పయాత్ర

వరికుంటపాడు: మండలంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయ సంకల్పయాత్ర నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మండలంలోని తోటలచెరువుపల్లి, పెద్దిరెడ్డిపల్లి, కొండాయపాళెం, కృష్ణంరాజుపల్లె, విరువూరు, పాపన్నగారిపల్లె, గొల్లపల్లె, యర్రంరెడ్డిపల్లి, ఇస్కపల్లె, నల్లబోతులవారిపల్లె గ్రామాల్లో ఈ యాత్ర జరుగుతుందన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అభిమానులు పాల్గొనాలన్నారు.

ముగ్గురు వలంటీర్ల రాజీనామా



ఉదయగిరి: మండలంలోని శకునాలపల్లి సచివాలయ పరిధిలోని ముగ్గురు గ్రామ వలంటీర్లు స్వచ్ఛందంగా గురువారం రాజీనామాలు చేశారు. తమ రాజీనామా లేఖలను ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తున్న తమపై ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ



ఉత్తరక్రియల్లో పాల్గొన్న రామిరెడ్డి, బీద, కాటంరెడ్డి

కావలి: దగదర్తి మండలం ఉలవపాళ్లకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ సర్పంచ్ పోలిశెట్టి శ్రీనివాసులును గురువారం రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటం రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శించారు. శ్రీనివాసులు మాతృమూర్తి పోలిశెట్టి బుజమ్మ ఇటీవల మృతి చెందడంతో గురువారం ఉత్తరక్రియలు జరిగాయి. ఈకార్యక్రమానికి వీరు హాజరై శ్రీనివాసులను పరామర్శించారు.

15 మద్యం బాటిళ్ల స్వాధీనం

మనుబోలు : ఎన్నికల నేపథ్యంలో ఎస్సై అజయ్‌కుమార్ హైవేపై తనిఖీలు చేస్తుండగా మండల పరిధిలోని వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఓ వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండడంతో అదుపులోకి తీసుకున్నారు. మడమనూరు గ్రామానికి చెందిన పన్నెం నరసయ్య నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

50 కుటుంబాలు టీడీపీకి గుడ్‌బై



జలదంకి: పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభినవ్‌రెడ్డి, ఇతర నాయకులు



ఉదయగిరి: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మండల నేతలు



అల్లూరు: జనసేనను వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలను కప్పిన విష్ణువర్ధన్‌రెడ్డి



కొండాపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: మండలంలోని గట్టుపల్లి దళితవాడలో టీడీపీకి చెందిన గోగుల రమణయ్య అనుచర 50 కుటుంబాలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పాయి. పార్టీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయగిరి వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అభినవ్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి వంటేరు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్ రెడ్డి, గట్టుపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు పులిం బాబుల్‌రెడ్డి, కాకాని మహదేవ, గద్దే శ్రీహరి, వట్టికాల మాల్యాద్రి, గుమ్మలంపాటి సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిక

ఉదయగిరి: మండలంలోని దాసరపల్లిలో పలు ముస్లిం కుటుంబాలు గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి నచ్చి తాము వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరపల్లి ఎంపీటీసీ సుభాని, సర్పంచ్ గౌస్‌మొహిద్దీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు మూలె వినయ్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కల్లూరు వెంకటేశ్వరరెడ్డి, తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన అభిమానులు

అల్లూరు: బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ టెంకాయచెట్లలో జనసేనకు అభిమానులు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. జనసేన నాయకులు పి గోవిందు, వి కళ్యాణ్, ఎ చైతన్య, కొండయ్య, వెంకటేశ్వర్లు, కొండయ్య, శ్రీను, పలువురు జనసేన కార్యకర్తలకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

కొండాపురం: మండలంలోని గరిమెనపెంట పంచాయతీలో గజ్జెలవారిపల్లి ఎస్టీ కాలనీకి చెందిన ఇరవై టీడీపీ కుటుంబాలు స్థానిక వైఎస్సార్‌సీపీ నేత ముసలారెడ్డి, యారవ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజగోపాల్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యారవ నరసింహరావు, షేక్ మహ్మద్, షేక్ సుభాని, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంత అభివృద్ధి మేకపాటితోనే సాధ్యం



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ పద్మావతి

సీతారామపురం: మెట్ట ప్రాంత అభివృద్ధి మేకపాటి రాజగోపాల్‌రెడ్డితోనే సాధ్యమని సీతారామపురం ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి అన్నారు. ఆమె గురువారం సాయంత్రం సోంపల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న చేసిన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లేసి ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సంక్షేమ పాలన కోసం మళ్లీ జగనన్నకు మనమంతా అండగా నిలిచి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, బాలాయపల్లి మాజీ సర్పంచ్ రమాదేవి, ఉపసర్పంచ్ ప్రకాష్, నాయకులు వెంకట్రామిరెడ్డి, వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పద్య నాటక కళాకారుల ఆత్మీయ సమావేశం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): సింహపురి పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశాన్ని నగరంలోని జీవీకే మెమోరియల్ హాస్పిటల్ వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహపురి పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘం పేరును ఆమోదించినట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 5న నిర్వహించే సంఘ సమావేశంలో కళాకారుల కష్టాలను తెలుసుకుని, భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచురామయ్య, నజీర్, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పద్య నాటక కళాకారుల ఆత్మీయ సమావేశం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సింహపురి పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశాన్ని నగరంలోని జీవీకే మెమోరియల్ హాస్పిటల్ వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహపురి పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘం పేరును ఆమోదించినట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 5న నిర్వహించే సంఘ సమావేశంలో కళాకారుల కష్టాలను తెలుసుకుని, భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచురామయ్య, నజీర్, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

15 మద్యం బాటిళ్ల స్వాధీనం

మనుబోలు : ఎన్నికల నేపథ్యంలో ఎస్సై అజయ్‌కుమార్ హైవేపై తనిఖీలు చేస్తుండగా మండల పరిధిలోని వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఓ వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండడంతో అదుపులోకి తీసుకున్నారు. మడమనూరు గ్రామానికి చెందిన పన్నెం నరసయ్య నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం

• విజయసాయిరెడ్డి, విక్రమ్‌రెడ్డి రోడ్‌షోకు విశేష స్పందన

ఆత్మకూరు : వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి ఆత్మకూరు పట్టణంలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు గురువారం ఆత్మకూరు పట్టణంలో చేపట్టిన రోడ్‌షోకు మహిళలు, నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఇరువైపులా మిద్దెపై నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. తొలుత జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఇంటికి వేణుంబాక విజయసాయిరెడ్డి, విక్రమ్‌రెడ్డి వెళ్లారు. అనంతరం బీఎస్సార్ సెంటర్‌లోని సుల్తాన్ షాహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభించారు. ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ పట్టణంలోని 14, 15, 16, 17, 18 19, 20 వార్డుల మీదుగా ప్రచారం చేశారు. హిల్ రోడ్డు, క్రిస్టియన్‌పేట, ఎరుకలసానినగర్, ఏసీఎస్సార్ కాలనీ, వందూరుగుంట, టెక్కే ప్రాంతం మీదుగా సాగిన ర్యాలీ కృష్ణ మందిరం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల నృత్యం ప్రజలను ఆకట్టుకుంది.


ఆకట్టుకున్న సంక్షేమ పథకాల నృత్యం


రోడ్ షోలో ప్రజలకు నమస్కారం చేస్తున్న విజయసాయిరెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి

నిండు మనస్సుతో ఆశీర్వదించండి

ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినిధులుగా తాము ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు భవిష్యత్‌లోనూ కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తిరిగి రావాలని, ఓటు అనే ఆయుధంతో జగనన్నను ఆశీర్వదించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కౌన్సిలర్లు పి.పెంచలయ్య, కొండా స్వరూపరాణి, మహబూబ్‌బాషా, పార్టీ నాయకులు ముజీబ్, రహీం, నందవరం ప్రసాద్, ప్రతాప్, ఐవీ రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఉల్సా పెంచలయ్య, తోడేటి మణి, కొండా చినవెంకటేశ్వర్లు, ప్రకాష్, రాజశేఖర్, కలాం తదితరులు పాల్గొన్నారు.


విశేషంగా తరలివచ్చిన జన సమూహం

నేడు ఆత్మకూరులో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రచారం

ఆత్మకూరురూరల్ : ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన కార్యాలయ సిబ్బంది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం రావులకొల్లు, చెర్లోయడవల్లి, నారంపేట, నాగులపాడు గ్రామాల్లో, సాయంత్రం జంగాలపల్లి, అశ్వనీపురం, నువ్వూరుపాడు, దేపూరు, బండారుపల్లి గ్రామాల్లో ప్రచారం సాగుతుంది.

కామాక్షితాయి సేవలో..


తీర్థప్రసాదాలు అందుకుంటున్న శ్రీరాంకుమార్ గౌతమ్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: కేంద్ర ఎన్నికల అధికారి శ్రీరాంకుమార్‌గౌతమ్ గురువారం జొన్నవాడలోని మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను ఆలయ సిబ్బంది అతిథికి అందజేశారు. కార్యక్రమంలో ఈఓ గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

• నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి

సంగం : రానున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యుడిగా తనను, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలు కోరిన అభివృద్ధిని చేసి చూపిస్తామని వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి తెలిపారు. మండలంలోని పడమటిపాళెం, పల్లిపాళెం గ్రామాల్లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితో కలిసి గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత పడమటిపాళెం, పల్లిపాళెం గ్రామాల్లో వారికి జెడ్పీటీసీ రావుల లక్ష్మీప్రసాద్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, పెంచలయ్య, కృష్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ మేకపాటి కుటుంబంతో కలిసి ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో 150 ఎకరాల సీజేఎఫ్ఎస్ భూముల సమస్యల పరిష్కారంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, పోలేరమ్మ ఆలయానికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ కొందరు మన పార్టీలో ఉండి ఐదేళ్లు అన్ని పనులు చేసుకుని ఎన్నికల సమయంలో పార్టీ మారారని, ప్రజలు తెలిపిన సమస్యలను పక్కన పెట్టారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పనిచేస్తామని తెలియజేశారు. ప్రస్తుతం మా వెంట నడుస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. గ్రామస్తులు తెలిపిన అన్ని సమస్యలను స్థానిక నాయకుల సహకారంతో పూర్తి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తుంగా ఇందూదర్‌రెడ్డి, దేవసహాయం, గంగవరపు పెంచలయ్య, ముడి మల్లికార్జునరెడ్డి, నేతలు బాలానాయుడు, ప్రసాద్‌రెడ్డి, పెంచలరెడ్డి, సర్పంచ్ చందు తదితరులు పాల్గొన్నారు.


చేజర్లలో విజయసాయిరెడ్డికి, విక్రమ్‌రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు


మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి పక్కన విజయసాయిరెడ్డి

సాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం

చేజర్ల : మండలంలోని గ్రామాలకు సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. చేజర్లలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితో కలిసి ఆయన గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రూ.11 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలు తవ్వి సాగునీటి సౌకర్యం పెంపొందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆదూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు సోమశిల కాలువ నుంచి చిత్తలూరుకు లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. దాని కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓబులాయపల్లి, మాముడూరు సాగునీటి కాలువలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. రూ.19.48 కోట్లతో 47.54 కిలోమీటర్ల డ్రెయిన్ల నిర్మాణం, రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామన్నారు. అలాగే షాదీ మంజిల్ నిర్మాణానికి నిధులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి కనపడరని, నిత్యం మీకు అందుబాటులో ఉండే విక్రమ్‌రెడ్డిని, తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నెల్లూరు పార్లమెంట్ స్థానానికి విజయసాయిరెడ్డి ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేశారని, దీని ప్రకారం ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తి కావడంతో పాటు చేజర్ల మండలంలో పలు ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత ఆనం రామనారాయణరెడ్డి హుందా రాజకీయాలు చేస్తే బాగుంటుందన్నారు. తనతో పాటు యాదవ నేత పీర్ల పార్థసారథిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, వైస్ ఎంపీపీ తిరుపతినాయుడు, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుందరరామిరెడ్డి, ఉపసర్పంచ్ కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.సుధాకర్‌రెడ్డి, పి.రామమనోహర్‌రెడ్డి పి.కిశోర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాలకొండారెడ్డి, మస్తాన్‌రెడ్డి, ఎ.పెంచలయ్య, మురళీయాదవ్, మస్తాన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రత్నారెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు

• ఈఓపీఆర్డీ ప్రసాద్

మనుబోలు : గ్రామాల్లో ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ జీవీఎల్ఎన్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మోహిసినా సుల్తానా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 11 గంటలు దాటితే ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. ఓఆర్ఎస్, గ్లూకోజ్ తరచూ తీసుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో పలువురు అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ సభ్యులు రాజేశ్వరమ్మ, వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు కార్తీక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఏఓ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతను గెలిపించండి


ఆత్మకూరు పట్టణం 11వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు


సోమశిల : చాపురాళ్లపల్లిలో..

ఆత్మకూరు : అన్నివర్గాల ప్రజలకు పథకాలు అందిస్తున్న సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మున్సిపల్ పరిధిలోని 11, 13 వార్డుల్లో పార్టీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేసి ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ గుడి సంధ్య, మాజీ కౌన్సిలర్ దొరసానమ్మ, కిశోర్‌రెడ్డి, 13వ వార్డులో కొప్పోలు వెంకటేశ్వర్లు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ దళిత కాలనీలో..

అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట మండల కేంద్రంలోని అంబేడ్కర్ దళిత కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, సర్పంచ్ కుదారి హజరత్తమ్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు.

గొల్లపల్లిలో..

చేజర్ల : మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెండిపల్లి జయంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉడతా చినరత్తయ్య, మన్నేపల్లి తిరుపతయ్య, మల్లికార్జున్, అశోక్, భాగ్యమ్మ, పెంచలమ్మ, సుమంత్, రవి పాల్గొన్నారు.

దళితుల మద్దతు జగనన్నకే

ఆత్మకూరురూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దళితుల మద్దతు పుష్కలంగా ఉంటుందని ప్రముఖ న్యాయవాది నందా ఓబులేసు, దళిత నేత నిజమాల నరసింహులు పేర్కొన్నారు. మండలంలోని అప్పారావుపాళెం పంచాయతీలో ఆత్మకూరు జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మితో కలిసి వారు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొప్పోలు వెంకటేశ్వర్లు, ఆంద్రా కాంతారావు, శ్యామ్, లింగంగుంట శ్రీనివాసులు, చప్పిడి కుమార్, కృష్ణయ్య, ప్రసాద్ నాయుడు, చంద్రా హజరత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపిలగుంట గ్రామంలో..

మర్రిపాడు : మండలంలోని ఏపిలగుంట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ హజరత్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను అందజేసి రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

బొమ్మవరం పంచాయతీలో..

సోమశిల : అనంతసాగరం మండలంలోని బొమ్మవరం పంచాయతీ చాపురాళ్లపల్లి గ్రామంలో, ఎస్సీ కాలనీలో జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో గురించి వివరిస్తూ మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ధనిరెడ్డి నారాయణరెడ్డి, సన్నపురెడ్డి నరసింహారెడ్డి, సన్నపురెడ్డి ఈశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లింగంగుంట జయరాములు, ధనిరెడ్డి రామానుజలరెడ్డి, అక్కలరెడ్డి శ్వేత, మధుసూదన్‌రెడ్డి, వెంకటరమణయ్య, సుబ్బరాయుడు, చెంచుకృష్ణయ్య పాల్గొన్నారు.


ఆత్మకూరురూరల్ : అప్పారావుపాళెం దళితకాలనీలో..


మర్రిపాడు : ఏపిలగుంట గ్రామంలో..


అనుమసముద్రంపేట : అంబేడ్కర్ కాలనీలో..


ఆత్మకూరు : 13వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు


చేజర్ల : గొల్లపల్లి గ్రామంలో..

ఏఎస్‌పేటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తా


పూలచద్దర్లను తీసుకెళ్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

• నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి

అనుమసముద్రంపేట : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేట దర్గాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి ఆయన గురువారం దర్శించుకున్నారు. తొలుత స్థానిక ప్రజాప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజరత్ నాయబ్ రసూల్, దొరసానమ్మల సమాధుల కోసం పూలచద్దర్లను తీసుకెళ్లి కప్పారు. ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. వారి వెంట వైఎసార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రమేష్‌రెడ్డి, పార్టీ నేతలు సూరా శ్రీనివాసులురెడ్డి, కోటిరెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, సంధాని తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి నివాసంలో ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వంద మంది యువకులు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. తొలుత సుబ్బారెడ్డి దంపతులు విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, పార్టీ నేతలు షేక్.సంధాని, రియాజ్ అహ్మద్, షేక్.రంతుల్లా, కోటిరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.